తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
13 జూలై 2024
పేజీలు : 08
Follow :



# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## రూ.2.23 కోట్ల విలువచేసే 223 చెక్కుల పంపిణీ

**జోగిపేట, జులై12( జనం సాక్షి):**
అందోల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులందరికీ శుక్రవారం అందోల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద అందోల్ తహసీల్దార్ భాస్కర్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ సాగర్ మధుకర్ రెడ్డి లు ప్రజాప్రతినిధిలో కలిసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. మున్సిపల్ పట్టణం, మండల పరిధిలోని మొత్తం రూ.2 కోట్ల 23 లక్షల 25 వేల 868 విలువచేసే 223 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అర్హులైన వారంద రూ ప్రభుత్వం అందించే పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల చిట్టి బాబు, హరికృష్ణ గౌడ్, కోరబోయిన నాగరాజు, నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, బి. శివరాజ్, పద్మనాభ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అశోక్, నాగరత్నం గౌడ్ పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో లక్ష్యాన్ని పూర్తి చేసేలా మొక్కలు నాటండి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండలాల వారీగా, వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వనమహోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల, ప్రజాపాలన కేంద్రాలు, మహిళా శక్తి కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిఎంలు, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 34 శాతం మాత్రమే మొక్కలు నారడం



జరిగిందన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో బాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం లో ప్రగతిలో వెనుకబడి ఉందని, పంచాయతీ, మండలాల వారీగా వన మహోత్సవం కార్యక్రమం సమీక్షించి పలు సూచనలు చేశారు. నిర్ణీత వ్యవధిలోగా జిల్లాలో 55 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మొక్కలు నాటేందుకు అంచనాలు పూర్తి చేయకుంటే పూర్తి చేయాలని ఎం.పి.డి. ఓ లను ఆదేశించారు. గత 10 సంవత్సరాలలో మొక్కలు నాటిన ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి మొక్కలు ఎన్ని బతికి ఉన్నాయి, ఎన్ని చని పోయాయని పరిశీలించాలని సూచించారు. మొక్కలు ఛని పోయిన చోట మొక్కలు నాటాలని అన్నారు. జిల్లాలో మొక్కలు నాటేందుకు మొక్కలు రెడీగా ఉన్నాయని తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి



## మున్సిపల్ కమిషనర్ కాజా మహిమద్దీన్

**తూప్రాన్ జులై 12( జనం సాక్షి):**
వర్షాకాల సీజన్లో వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఇల్లు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ కాజా మహిమద్దీన్ తెలిపారు. తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలోని బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు వెట్టర్ బోర్న్ డిసీసెస్ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటి నిర్మూలనకు కావాల్సిన చర్యలను విద్యార్థులకు అబ్బగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధికి సంబంధించి దోమలను ఎలా నివారించాలో విద్యార్థులకు వివరించారు. మున్సిపల్ సీనియర్ అకౌంటెంట్ సంతోషి రాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ చింతల మధు, వార్డ్ఫీసర్ భాస్కర్, గొల్ల భాస్కర్, స్వప్న, జవాన్లు వెంకటేష్, వినోద్ లు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

## తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ అశోక్

**వీపనగండ్ల జూలై 12 (జనం సాక్షి)**



కొల్లాపూర్ మండలం కేంద్రంలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాల గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్.అశోక్ గిరిజన సంక్షేమ కమిషనర్ సర్వేశ్వర్ రెడ్డి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఈ సందర్భంగా లింగాల మండలం రాయవరం ఆశ్రమ పాఠశాల నార్లాపూర్ పెద్దుటి ఆశ్రమ పాఠశాల మొలచింతలపల్లి ఆశ్రమ పాఠశాల సమస్యల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు



**కౌడిపల్లి జూలై 12 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, వెల్మకన్న గ్రామంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర రైస్ మిల్ దగ్గర రైస్ మిల్ యజమాని బొడ్ల సురేష్, గతంలో తను ఖరీదు చేసి కొన్న రైస్ మిల్ హద్దు కడీల పరిధి దాటి ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్లను, రాళ్లను జేసీబీతో తీసి కబ్జా చేస్తున్నారన్న విషయాన్ని వెల్మకన్న గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ భూమిలో తొలగించిన చెట్ల స్థానంలో మళ్ళీ మొక్కలను నాటాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే జేసీబీతో ప్రభుత్వ భూములలో చెట్లను తొలగించడం, రాళ్లను తొలగించడం చెరువులో మట్టిని సైతం అక్రమంగా తరలించారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**మఖ్తల్ జూలై 12 (జనంసాక్షి)**

సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని మున్సిపల్ కౌన్సిలర్ జి ప్రసన్న బలరాంరెడ్డి అన్నారు. మక్తల్ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలోని పల్లె దవాఖాన వద్ద శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖాన ఆవరణలో వైద్యురాలు విరోచిత తో కలిసి మొక్కలను నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి. బలరామ్ రెడ్డి, ఏఎన్ఎం సత్యనారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన జర్నలిస్ట్‌కు ఘన నివాళి

**మృతిని కుటుంబాన్ని పరామర్శించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ)రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై12(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ మల్లెపల్లి కర్ణాకర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ)రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ మృతిని కుటుంబాన్ని పరామర్శించి,బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ చౌరస్తాలో మృతుడు కర్ణాకర్ చిత్రపటానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యద్శి రాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణయ్య, సినియర్ జర్నలిస్టులు కిషోర్, కొండ కింది మాధవరెడ్డి,చీకిరాల పట్టాభి,ధర్వేష్, సుదర్శన్,ఎస్ఎస్ బాబు,దస్తగిరి, వెంకటేష్, కురుమూర్తి, నేతాజీ గౌడ్,ప్రసాద్ తదితర అభిమానులు పాల్గొన్నారు.



## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**ప్రత్యేక అధికారి సురేష్ కుమార్**

**మాగనూర్ జూలై 12 (జనం సాక్షి):**

నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి సురేష్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లే భవిష్యత్తుకు బాటలని అన్నారు. చెట్లు లేకపోతే పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తిమ్మప్ప, అంజప్ప గౌడ, మాజీ ఎంపీటీసీ బంగిలక్ష్మీ తాయప్ప, మాజీ ఉప సర్పంచ్ అంజమ్మ శంకర్, పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

- **ముదిరాజులను బిసిడి నుండి బిసిఎకు పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని అమలు పరచాలి**
- **ముదిరాజు మహాసభ రాష్ట ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జులై12(జనంసాక్షి):**

ముదిరాజులకు అభయహస్తంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండా ప్రకాష్ ఆదేశాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బల్ల సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుండి 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు సమర్పించడానికి నిర్ణయించామని తెలిపారు. అభయ హస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15వ తేదీ 19 2 2009 ముదిరాజ్ /ముత్త రాశి/ తేనుగోళ్లను బీసీ డీ నుండి బీసీ ఏ కు పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బిసిఏలో మార్చడం జరగాలని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్‌ఎల్‌సి11 10 2022 ఈ సమస్యలను రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బీసీ కమిషన్‌కు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, డిఎఫ్‌సిఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు నూకం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సందు యాదగిరి, కార్యనిర్వాహణ కార్యదర్శి ఎర్రవోలు మహేష్, డైరెక్టర్స్ కేసారపు వెంకటయ్య, గొడుగు బాలచందర్, తిమ్మాజిపేట మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి లక్ష్మణ్, కొడిపర్తి సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య, వెల్దండ వెంకటేష్,సొసైటీ అధ్యక్షులు శోభన్, రాజు కనుకు, శివ, కొండమోని రాజు ,శంకర్, సైదులు, ఎర్రమోని శివయ్య, కుమ్మెర సొసైటీ మాజీ అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు గూళ్ళ చెన్నకేశవులు, బయ్య రాములు, శంకర్, జాజాల రాములు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మల్లెల కర్ణాకర్ మృతి సమాజానికి తీరని లోటు

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు,మానవతా వాది జట్టి ధర్మరాజు**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 12(జనంసాక్షి):**

సమాజానికి సేవ చేసే వృత్తి జర్నలిస్టు వృత్తి అని, అలాంటి వృత్తిలో ఉన్న కర్ణాకర్ మృతి సమాజానికి తీరని లోటు అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్రం ఫోరం అధ్యక్షుడు, మానవతావాది జెట్టి ధర్మరాజు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మల్లెల కర్ణాకర్ అంతిమయాత్రలో నాగర్ కర్నూల్ జర్నలిస్టులతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర ఫోరం అధ్యక్షుడు మానవతావాది జెట్టి ధర్మరాజు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలి వద్ద మల్లెల కర్ణాకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మానవతావాది జెట్టి ధర్మరాజు మాట్లాడుతూ ఎక్కడ కనిపించినా అన్నా అని నోరార పిలిచే కర్ణాకర్ నేడు మన మధ్యల లేడు అన్న మాటనే చాలా బాధాకరం వేస్తున్నారని సమాజం కొరకు పనిచేసే ఏ వృత్తి వారైనా వ్యక్తిగతంగా తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం ఊహించుకోవద్దని అయన సూచించారు. అంజనమ్మ కృష్ణయ్యల దంపతులకు ఐదవ సంతానంగా జన్మించిన కర్ణాకర్ కరుణామయుడు లాగా తోటి వారు ఎవరు ఆపదలో ఉన్న కూడా పిలుపులో వచ్చి సహాయాన్ని అందించే గొప్ప మనసున్న వ్యక్తి కర్ణాకర్ అని ఆయన కొనియాడారు. కర్ణాకర్ అంతిమయాత్రలో పాల్గొని కర్ణాకర్ అంతిమయాత్ర పూర్తి అయ్యేంతవరకు ఉండి కరుణాకర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని




**మక్తల్ జూలై 12 (జనంసాక్షి)**

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పార్వతి అనే విద్యార్థిని గోల్డ్ మెడల్ సాధించినట్లు జగదీష్, రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 7 వ తేదీన పుల్లెల గోపీచంద్ అథ్లెటిక్స్ అకాడమీ హైదరాబాద్ లో జరిగిన 2 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో మక్తల్ ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ మరియు చిట్యాల సబ్ సెంటర్ క్రీడాకారులు పార్వతి గోల్డ్ మెడల్, మాధవి, గౌశిక మరియు వరుణ్ లాంగ్ జంప్ లో మూడు బ్రౌంజ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఇండియన్ జూనియర్ అథ్లెటిక్స్ కోచ్ నాగపూరి రమేష్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి మెడల్ మరియు సర్టిఫికెట్స్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నారాయణ పేట అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ రమణ, కోచ్ జగదీష్, రాజు, రమణమ్మ, జాతీయ స్థాయి క్రీడాకారిణి దీప్తి జీవంజి క్రీడాకారులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర సమావేశంలో పాల్గొన్న పేట నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

హైద్రాబాద్ మల్లికా కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన బిజెపి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో నారాయణపేట జిల్లాకు చెందిన బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే. రతంగ్ పాండు రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎ.వెంకట్ రాములు, జిల్లా బిజెపి అద్యక్షుడు పి.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శులు భాస్కర్, రఘు రామయ్య గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ జి.కే.నర్సింహులు పాల్గొన్నారు. సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం చేయాల్సిన చర్యలను కేంద్ర మంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర మంత్రి బండి సంజయ్ దిశానిర్దేశం చేశారనీ తెలిపారు.



## నిందితులను కఠినంగా శిక్షించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

కర్నూల్ జిల్లా ముచ్చుమారి గ్రామంనికి చెందిన ఎనిమిదిదేళ్ల వాల్మీకి చిన్నారి బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నారాయణపేట వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అదే గ్రామనికి చెందిన ముగ్గురు మైనర్ బాలురు హత్యాచారం చేసి హత్య చేశారనీ తెలిపారు. వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ తహశీల్దార్ రానాప్రతాప్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పట్టణ అధ్యక్షులు బోయ లక్షణ్, కాంగ్రెస్ నాయకులు బోయ శరణప్ప, మాజీ కౌన్సిలరు రమేష్, బోయ వెంకట్ రాములు సైకిల్ రాములు ,చంద్ర శేఖర్ ,విజయ్ ,బోయ ఆనంద్ ,బోయ అంజి, రవి కుమార్, కిషోర్, అప్పి తదితరులు పాల్గొన్నారు.

# జాజాపూర్ పాఠశాలలో 75వ వన మహోత్సవం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 75 వన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.డిపిఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఓ చెట్టును దత్తత తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలని మరియు చెట్ల నుండి అనేక రకాలైనటువంటి లాభాలు పండ్లు కూరగాయలు ఔషధ మొక్కల నుండి లభిస్తాయని వర్షాలు విరివిరిగా పడడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ పాఠశాలలో 150 మొక్కలు నాటడం జరిగిందని, వాటిలో దానిమ్మ జామ బొప్పాయి పూల చెట్లు మరియు రకరకాల చెట్లను నాటడం జరిగింది, ప్రతి విద్యార్థికి చెట్టును దత్తత తీసుకొని సౌరక్షించే బాధ్యత విద్యార్థులదే చెట్ల నుంచి అనేక రకాలైనటువంటి ఉపయోగాలు ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట్ ఎంపీడీవో బాలాజీ స్పెషల్ ఆఫీసర్ రంగారావు ఏపీఓ ప్రవీణ్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ రాజు గ్రామపంచాయతీ కార్యదర్శి సుమలత పాఠశాల సిబ్బంది విజయ మధుసూదన్ రావు, హెచ్ భాను ప్రకాష్, లక్ష్మణ్, శ్రీదేవి, నరసింహ నర్సింలు ప్రతాప్, శశిరేఖ, ప్రాథమిక పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణం గౌడ్, శ్రీదేవి ఉపాధ్యాయులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సురేష్ అంగన్వాడి టీచర్స్ అనంతమ్మ ఉషారాణి కమలమ్మ సంమిక్త తదితరులు పాల్గొన్నారు.

# డ్రై డే నిర్వహణను పరిశీలించిన జిల్లా వైద్య,అరోగ్య శాఖ అధికారి



**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 12(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ శుక్రవారం మున్సిపాలిటి పరిదిలోని దేశీటిక్యాల వార్డ్ లో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. కె. సుధాకర్ లాల్ పరిశీలించారు. అనంతరం ఆయన వైద్య సిబ్బంది తో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వారి ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూడాలని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వ లేకుండా చూసుకునేల అవగాహన కల్పించాలని, వారంలో ఒకరోజు డ్రై డే కచ్చితంగా పాటించేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ దేశీటిక్యాల వార్డులోని ప్రజలతో మాట్లడుతూ, దోమకాటు వల్ల డెంగీ, మలేరియా లాంటి జ్వరం వస్తుందని తెలిపారు. ఇంట్లో వాడని పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పూలకుండీలు, ఫ్రిజ్‌లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చని చెప్పారు. ప్రతిఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. మలేరియా, డెంగీ లాంటి సీజినల్ వ్యాదుల నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులోనే ఉంటున్నారని, ఎటువంటి జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ఎవరు అధైర్య పడోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎచ్ఎమ్ డీపీఓ రెనయ్య, డా. నారాయణ స్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్. శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడవ రోజు కొనసాగుతున్న అంగన్వాడి రిలే దీక్షలు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**
పదవీ విరమణ బెనిఫిట్ అంగన్‌వాడీ టీచర్లకు రెండు లక్షల హెల్పర్లకు లక్ష వేతనం లో సగం పెన్షన్ ఇచ్చె దాక అంగన్వాడీ రిలే దీక్షలు ఏడో రోజు కొనసాగుతున్నాయని అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బలరాం ,జిల్లా కార్యదర్శి మంజుల డిమాండ్ చేశారు.నేటికి రేలే దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి నారాయణ పేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ దగ్గర జరిగిన దీక్షల్లో పాల్గొన్న అంగన్ వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. గత ఏడు రోజులపాటు రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు కనీస వేతనం 18000 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు సేవలందించిన అంగన్‌వాడీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు.ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే జులై 15న తెలంగాణ వ్యాప్తంగా 119 మంది ఎమ్మెల్యేల ఇంటి ముందు ధర్న చేస్తామన్నారు. ఈ దీక్షలు మక్తల్ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ,జమున,యశోధ అనురాధ, లలిత, శివపార్వతి, తారమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డాన్స్ మాస్టర్స్ కమిటి ఏర్పాటు



**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 12(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో జిల్లా డాన్స్ మాస్టర్ల యూనియన్ ను నియమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలోజి సత్యం మాస్టర్, మురళీధర్, దేవేంద్ర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని కష్టాలను దాటుకుంటూ ప్రతి ఒక్కరి జీవితాలను వెలుగు నింపాలని డాన్సే ప్రాణంగా పెట్టుకొని ప్రపంచానికి ఎన్నో కళలను నైపుణ్యంతో తీర్చిదిద్దగల గురువు ఒక డాన్స్ మాస్టర్ అంటూ వారు అన్నారు. డాన్సర్స్ అందరూ ఒక వేదికగా ఉండాలంటూ వాటి నుంచి జిల్లాకు ఎన్నో పథకాలు తేవాలని అది కలిసికట్టుగా ఉంటేనే అది సాధ్యమవుతుందని దానికోసం ఒక యూనియన్‌గా ఏర్పడడం చాలా అభినందనీయమని పోలోజు సత్యం మాస్టర్ అన్నారు. అనంతరం ఈ యూనియన్ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు అహర్నిశలుగా కష్టపడి ఎన్నో పథకాలు సాధించాలని వీటిని ముందు ముందుకు తీసుకెళ్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని వారు సూచించారు. మరియు కొన్ని నిబంధనలతో కూడిన పట్టికను యూనియన్ సభ్యులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులుగా జి.మురళీధర్ రావు, గౌరవ అధ్యక్షులుగా పోలోజు సత్యం మాస్టర్, అధ్యక్షులు భీముడు మాస్టర్, ప్రధాన కార్యదర్శిగా అచ్చంపేట రాజు మాస్టర్, జిల్లా ఉపాధ్యక్షులుగా శేఖర్ మాస్టర్, నాగరాజు మాస్టర్, విజయ్ మాస్టర్ సంయుక్త కార్యదర్శిగా భరత్ మాస్టర్, కోశాధికారిగా రోజా మాస్టర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా యాదగిరి నీ ఏకగ్రీవంగా నియమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి డాన్స్ మాస్టర్స్ పాల్గొన్నారు.



# మక్తల్ ఎమ్మెల్యేను సన్మానించి పేట బార్ అసోసియేషన్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**
మక్తల్ మున్సిఫ్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శుక్రవారం నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.మక్తల్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని నారాయణపేట న్యాయ వాదులు కలిసి మక్తల్ కోర్టు ఏర్పాటు చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్ ,మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ బార్ కార్యదర్శి చెన్నారెడ్డి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ సీనియర్, న్యాయవాదులు ఎస్. నారాయణ, కురుమన్న గౌడ్ లక్ష్మీపతి గౌడ్, దత్తాత్రేయ, సూర్య ప్రకాష్, ఎం భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణపేట బిమక్తల్ ఆర్అండ్‌బి రోడ్డును గుతగలమయాల్ని రిపేర్ చేయించి కొత్త రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేను కోరారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బిజినేపల్లి జూలై 12 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోనికి చెందిన బైండ్ల పెద్ద రాములు (50) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నెల్లికంటిమహేశ్వర్ రెడ్డి శుక్రవారం ఉదయం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు మంగి మురళి, సాయిబాబా, పరుశురాములు, రాములు తదితరులు ఉన్నారు.



# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

**కృష్ణ. జులై 12 (జనం సాక్షి)**
కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంతో ఎంపీడీవో జానయ్య పరిశీలించారు.అనంతరం పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యానికి పౌష్టికాహారం,నమోదైన పిల్లల సంఖ్య, రికార్డ్స్ మరియు తదితర అంశాలపై పరిశీలించారు. విద్యార్థులు చదువుకోవాలని తల్లి,తండ్రులకు పేరు ప్రతిష్టలు కీర్తి పొందాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. విద్యార్థులందరు ప్రతి రోజు పాఠశాలకు హాజరై చక్కగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి ఏళ్ళవేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జానయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెబ్బేరు మున్సిపాలిటీలో వనమహొత్సవం

**పెబ్బేరు జూలై 12( జనం సాక్షి)**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో వనమహొత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్, కమిషనర్ ఆదిశేషు శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా వన మహొస్తవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని 7వ వార్డులోని అయోధ్య నగర్‌లో ప్రారంబించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని, నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు. 2023లో నిర్వహించిన హరితహరంలో అవార్డు రావడం జరిగిందని గుర్తు చేశారు. ఏడాది రావడానికి అవకాశం ఉందని ఆషాబావం వ్యక్తం చేశారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని నినాదాలు చేశారు. కమిషనర్, మాట్లాడుతూ.. మొక్కలు పెంచడం భాద్యతగా తీసుకొని పుట్టిన రోజుకి గాని, పెళ్లి రోజున గాని సందర్భానుసారం మొక్కలను నాటలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఎల్లస్వామి పద్మ వేణు యాదవ్ మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, రాధ వార్డ్ ఆఫీసర్‌లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ బాలిక ఆత్మహత్య..!

**న్యాల్ కల్, జులై 12, (జనం సాక్షి):**

ప్రేమ వికటించడంతో ఓ మైనర్ బాలిక (16) ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం లోని రేజింతల్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు, హద్దునూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన బర్దిపూర్ శాంతమ్మకు ఇద్దరు కూతుళ్లు. శాంతమ్మ భర్త విట్టల్ గతంలో మృతి చెందడంతో కూలి పని చేస్తూ ఆ ఇద్దరు కూతుళ్లను పోషిస్తూ చదివిస్తోంది. పెద్ద కుమార్తె 16 సంవత్సరాల మైనర్ బాలిక కొండాపూర్ లోని ఓ ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన నట్కరి రమేష్ , మైనర్ బాలిక ఒకరిని ఒకరు ప్రేమించుకున్నారు. బాలిక మైనర్ కావడంతో ఇరువురు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో బాలిక మైనర్ పూర్తయిన తర్వాత పెళ్లి చేస్తాం అంటూ ఒప్పించారు. అయితే హాస్టల్లో చదువుతున్న బాలిక 15 రోజుల క్రితం హాస్టల్ నుండి ఇంటికి వచ్చి ఇక్కడే ఉండిపోయింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం మధ్యాహ్నం ఇంట్లోని దూలానికి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పెండ్లి విషయంలో మనస్థాపానికి గురై నా కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతి చెందిన మైనర్ బాలిక తల్లి శాంతమ్మ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. హద్దునూర్ ఎస్సై రాము నాయుడు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## బంగారు భవిష్యత్తుకు.. క్రమశిక్షణే తొలి పునాది”

### జాతీయ రైతునేత డిల్లి వసంత్

**న్యాల్ కల్, జూన్ 12, (జనం సాక్షి):**

ద్యాబుద్ధులు బోధించే అధ్యాపకుల పట్ల అపారమైన అభిమానం, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, తెలుసు కోవాలనే తపన, సమాజ హితం కోసం నిరంతర సాధన ఎంతో అవసరమని జాతీయ రైతు నేత, బీజేపి నాయకుడు డిల్లి వసంత్ స్పష్టం చేశారు. శుక్రవారం రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్ పట్టణ శివారు, గాంధీనగర్ ప్రాంతంలోని మానవ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ అధినేత వీకేష్ కోలియా ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీలకు మార్గదర్శనం చేశారు. దాదాపు గంట పాటు ఇన్స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థినీలతో నేరుగా ముఖాముఖి చేపట్టారు. జీవితంలో ప్రతి ఒక్కరూ అనుకున్నది సాధించి, ఎదగాలంటే క్రమ శిక్షణ, పెద్దల పట్ల గౌరవం, సేవ నిరతి ఎంతో విలువైనదని సూచించారు. విద్యార్థినీలకు వివిధ రకాల ప్రశ్నలను సంధిస్తూ వారి నుండి సమాచారం రాభట్టేందుకు ప్రయత్నించారు. ప్రతిభ చాటిన విద్యార్థినీలకు కొంత నగదుతో పాటు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మఖ్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డివి చారి

- ఘనంగా 22వ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ జూలై 12 (జనంసాక్షి)**



లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ బీమా 22వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ మఖ్తల్ 2024-25 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుడిగా డి.వి చారి, సెక్రటరీగా శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారిగా అంజనప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరుకాగా ప్రోగ్రాం చైర్మన్ గా గవినోళ్ల గోపాల్ రెడ్డి, కో చైర్మన్‌గా సత్యాంజనేయులు వ్యవహరించారు. క్లబ్ ఎక్స్ టెన్షన్ చైర్మన్ గా నటరాజ్, ఇన్ స్టాలేషన్ ఆఫీసర్‌గా మహేంద్ర కుమార్ రెడ్డి, వక్తగా రాధాక్రిష్ణ పాల్గొన్నారు. తొలుత లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఇతరులు కలిసి మొక్కలు నాటారు. అనంతరం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నటరాజ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది మున్సిపల్ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వాకిటి శ్రీహరికి లయన్స్ క్లబ్ తరపున శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గత ఏడాది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి లయన్ అంబాదాస్ చదివి వినిపించిన అనంతరం నూతన అధ్యక్షుడు డీవీ చారికి బాధ్యతలు అప్పగించడంలో భాగంగా గంట, గ్యావెల్ ను అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన డీవీచారితోపాటు ఇతర కార్యవర్గంకు సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత డాక్టర్స్ డే లో భాగంగా వైద్యులు డాక్టర్ పార్వతి ప్రాణేశ్, డాక్టర్ సునీత బాలనర్సయ్య, డాక్టర్ మాధవి అనిల్ కుమార్ లను శాలువాతో సత్కరించారు. ఇటీవలే పదవీ విరమణ పొందిన రిటైర్డ్ టీచర్ అరుణను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మఖ్తల్ కు రాష్ట్రంలోనే మంచి పేరు ఉందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, బి.కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, చంద్రకాంత్ గౌడ్, జుబేర్, బస్వరాజ్, కోళ్ళ వెంకటేష్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, కావలి తాయప్ప, సూగురు జైపాల్ రెడ్డి, సుకన్య చంద్రశేఖర్, సిద్దలింగప్ప, కట్టా వెంకటేష్, ఆడెం శ్రీనివాస్, నాగరాజ్, సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్, విక్రమ్, జయశ్రీ టీచర్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్‌లో 21 మంది బాలకార్మికులకు విముక్తి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10 బృందం దాడులు నిర్వహించి 05 మంది బాలకార్మికులను పట్టుకోవడం జరిగింది. ఈ నెలలో ఇప్పటివరకు 21 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది వీరిలో 20 మంది బాలికలు, ఒక బాలుని పట్టుకోవడం జరిగింది. వీరంతా బట్టల షాపులలో, కిరాణం షాప్, మెకానిక్ షాప్ లో, హొటళ్లలో, పత్తి చేలలో బాలకార్మికులుగా పని చేయుచున్నారు. ఆపరేషన్ ముస్కాన్-10 బృందం దాడులు నిర్వహించి పట్టుకొని సి డబ్ల్యూ సి ఆఫీస్‌లో అప్పగించడం జరిగింది అని తెలిపారు.తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బల కార్మికులను పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆపరేషన్ ముస్కాన్-10 నోడల్ అధికారి డి.ఎస్పి ఎన్ లింగయ్య తెలిపారు. బాల్యం ఎంతో విలువైనది ఈ వయసులో పిల్లలని చదువుకోనివ్వాలని ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందిస్తున్నారని ప్రజలు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని



వారిని బడిలో చేర్పించాలని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వగలరని డీఎస్పీ కోరారు.

# రక్షించండి మహా ప్రభో..!

**సంగారెడ్డి, జులై 12, (జనం సాక్షి ):**

పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న గ్రామ సింహాల బెడదని తొలగించాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి అన్నారు. శుక్రవారం పట్టణంలో కుక్కల బెడదను నివారించి ప్రజలను రక్షించాలని కోరుతూ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ 'ప్రసాద్ చౌహన్' కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ద్వారకా రవి మాట్లాడుతూ పట్టణంలో స్వైర విహారం చేస్తున్న 'వీధి కుక్కల' నుండి పట్టణ వాసులను రక్షించాలని కోరారు. పట్టణంలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ఆషాడ మాస సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 'ఎల్లమ్మ', 'పోచమ్మ' 'దుర్గమ్మ', 'భవాని మాత' దేవాలయాలకు సంబంధించి కావలిసిన సాంప్రదాయక అవసరాలు, మౌళిక వసతులు కలర్స్ వేయాలని కోరినారు. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న చోదకులకు కళ్ళల్లో ధూళి, దుమ్ము పడుతుందని



సంగారెడ్డి మెయిన్ రోడ్డు, బైపాస్ రోడ్డు నందు రోడ్డుపైన 'మట్టి' పేరుకుపోవడం జరిగిందని రోడ్డును శుభ్రపరచి 'మట్టి' ని తొలగించాలని కోరినారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ కసిని వాసు రజిని, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అజయ్, బాలమురలీధర్, సతీష్, ప్రవీణ్, తులసి రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్కల్ ఎస్సైగా క్రాంతి కుమార్ పాటిల్

**పుల్కల్ జులై 12 (జనం సాక్షి)**

పుల్కల్ ఉమ్మడి మండల నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ పాటిల్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించద్దని సూచించారు. మండల ప్రజలు సహకరించాలని కోరారు.




## శ్రీ దుర్గాభవానికి నరేన్ దేశ్పాండే ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 12 (జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామంలో జరిగిన శ్రీ దుర్గా భవాని జాతర మహొత్సవంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకులు నరేన్ దేశ్పాండే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేన్ దేశ్పాండే మాట్లాడుతూ ఆషాడమాసం పురస్క రించుకొని జిల్లావ్యాప్తంగా బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పంట దిగుబడి వచ్చి లాభాలు గడించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయ అభివృద్ధి కొరకు తన వంతు విరాళం అందజేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

## ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



**దౌల్తాబాద్ జూలై 12(జనం సాక్షి)**

ప్రతి మనిషి తన జీవితంలో ఉజ్వల భవిష్యత్తు చదువుతూనే లభిస్తుందని విద్య ద్వారానే సమాజంలో ఉన్నత విలువ గుర్తింపు లభిస్తాయని, ప్రతి ఒక్కరు చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనుభ్యసించి ట్రిబుల్ ఐటీకి ఎంపికైన దీక్షిత, పవన్ కుమార్‌లను ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారని అలాంటి విద్యార్థులకు సరైన ప్రోత్సాహం లభిస్తే మట్టిలో మాణిక్యాలు తయారవుతారన్నారు. ఇటీవల ప్రకటించిన ఐఐఐటీ ఫలితాలలో బేగంపేట విద్యార్థులు ఏర్పుల దీక్షిత, ఒగ్గు పవన్ కుమార్ ఇద్దరు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఇద్దరు విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని వచ్చే సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావాలన్నారు. విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు 10 జిపిఏ లక్ష్యంగా ఇప్పటి నుంచే చదవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. అందరూ ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. సంపద హోదా ఇవ్వలేని గౌరవం, విలువ చదువు ద్వారా మాత్రమే లభిస్తాయన్నారు. కాబట్టి విద్యార్థులు అందరూ చదవాలి అందరూ ఎదగాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి బేగంపేట విద్యార్థులకు సన్మానం చేసిన ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నే గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ కుమార్, సంజీవ్, రాములు గౌడ్, నర్సింలు గౌడ్, నరేందర్, ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, వసంత, దివాకర్, శ్రీనివాస్ రెడ్డి, వసంత, పావని, సిఆర్పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**టేక్మాల్ జూలై 12 (జనం సాక్షి)**

టేక్మాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 97 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ, తహసిల్దార్ కృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ కిషోర్, ఎంపీడీవో రియాజుద్దీన్, ఆర్ఐ శ్రీకాంత్, టేక్మాల్ ప్రత్యేక అధికారి, ఏవో రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కోహెడ జూలై 12(జనంసాక్షి):**

మండలంలోని చెంచల్ చెరువు పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల చెంచల్ చెరువుపల్లి గ్రామం నుండి బదిలీపై అలాగే ప్రమోషన్లలో వెళ్లిన ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, పరశురాములు, రమణ, సంపత్, రవీందర్ రెడ్డి ,సంజీవ్ అనే ఉపాధ్యాయులను విద్యార్థులతో కలిసి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుడుగు రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే క్రమశిక్షణతో కూడిన నాణ్యతమైన విద్య నేర్పబడుతుందన్నారు. అలాగే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెళ్లిన పాఠశాలలో మంచి పేరు ప్రాఖ్యాతులు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్పర్సన్ మందస్వరూప, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, శంకర్, రాజు, కృష్ణ, రాజేశ్వరి, మాధవి లత, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడుకోలు

**మునిపల్లి జూలై 12 (జనం సాక్షి )**



మునిపల్లి మండలంలోని మల్లిఖార్జునపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల నుండి బదిలీపై వెళ్లిన అంజిరెడ్డి,సత్యనారాయణ, రాజేశ్వర్ రావు, చంద్రమౌళి, సుజాఉద్దీన్ దేవదాసు, శశికళ, సృజనకుమారి ఉపాధ్యాయులకు గ్రామస్థులు ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు శాలువా, పూల మాలలతో సన్మానించి,జ్ఞాపికలను అందించి ఘనంగా వీడుకోలు పలికారు. అదేవిధంగా వీరి స్థానంలో పాఠశాలకు బదిలీపై వచ్చిన సంగమేశ్వర్, గుణాకర్, కవిత, జ్యోతి, రవికుమార్, యశోద, వినోద, అనంత రామ్ గౌడ్‌లను, శాలువా పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, చంద్రమౌళి లు పోటీ పరీక్షలకు అందించిన తీరును కొనియాడారు. వీరి ప్రత్యేక శిక్షణ వలన తమ పిల్లలు చాలామంది నవోదయ, గురుకుల, మోడల్ స్కూల్ లలో సీట్లు పొంది ఉన్నత విద్యని అభ్యసిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్బంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, చంద్రమౌళిలు తమ జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలకి స్మార్ట్ టీవీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మణిక్యమ్మ, గ్రామస్థులు నర్సింలు, పాండు, ఫత్తు, మల్లేశం, షబ్బీర్, సుభాష్, పరశురామ్, బుచ్చన్న పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారంలో ముందున్న సిఐటియు

### పార్కర్ పరిశ్రమంలో సిఐటియు జెండా



**పటాన్చెరువు జులై 12(జనంసాక్షి)**

కార్మిక సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నది సిఐటియూ అని ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు యూనియన్ అధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం నాడు పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలోని పార్కర్ పరిశ్రమలో సిఐటి జెండా ఆవిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం పాటుపడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు. సిఐటియు ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అయితున్నాయనీ, కార్మిక చట్టాల పైన పూర్తిగా అవగాహన ఉన్న సంఘం సీఐటీయూ సంఘమని అన్నారు. సిఐటియు ఉన్నచోటనే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల సమస్యలు సిఐటియు ద్వారానే పరిష్కారం అయితున్నాయని ఆయన అన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు, ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు, లేబర్ కోడ్ లను తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా సవరించారని అన్నారు. లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కనీస వేతనాలను వెంటనే సవరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగారెడ్డిలు మాట్లాడుతూ కార్మికులంతా సంఘటితంగా ఉండాలని కోరారు, ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి

### తాజా మాజీ ఎంపీటీసీ పాండు



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 12 (జనం సాక్షి)**

ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని పెద్ద గోపులారం, గొర్రె గట్టు తాజా మాజీ ఎంపీటీసీ పాండు పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీ కావడంతో వారికి పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బదిలీపై వెళున్న సుధాకర్, సుజాత, రమేష్, సంగీత, సత్యనారాయణ, గోపాల్‌తోపాటు ప్రాథమిక పాఠశాల నుంచి నిక్కత్ సుల్తానా లు బదిలీపై వెళ్తున్నవారిని పాండు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పెద్ద గోపులారం పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న ప్రతి ఒక్కరికి బదిలీలు ఉంటాయని తాము ఉద్యోగ సమయంలో అందించిన సేవలే గుర్తుండిపోతాయని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులకు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

**మఖ్తల్ జూలై 12 (జనంసాక్షి)**



బదిలీల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసినా ఏస్జిటి ఉపాధ్యాయులకు బదిలీ జరిగిన కూడా అధికారులు రిలీవ్ చేయక పోవడం, విద్యాశాఖ అధికారుల అనాలోచిత నిర్ణయం తో వారు నిరుత్సాహానికి లోను కావడం జరిగింది. బదిలీ పొందిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కర్ని గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు, శుక్ర వారాల్లో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్,మండల నోడల్ ఆఫీసర్ అనిల్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ చంద్రకళ గార్లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాద్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు ఇకనైనా మానుకోండి

**కొండపాక, జూలై,12(జనం సాక్షి):**
అసత్య ప్రచారాలు ఇకనైనా మానుకోవలని మంగోల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ చారి అన్నారు.శుక్రవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామసభలో నిధుల్లో నుంచి డబ్బు దుర్వినియోగం చేశారని కొంత మంది ఆరోపణ చేశారన్నారు.నిజానికి దుర్వినియోగం చేసింది గ్రామ కార్యదర్శి, కొత్తగా వచ్చిన స్పెషల్ ఆఫీసర్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారనీ కిరణ్ ఆరోపణ చేశారు. కానీ కొంతమంది పని కట్టుకుని కిరణ్ యే నిధుల దుర్వినియోగం చేశారని గ్రామంలో అసత్య ప్రచారాలు మొదలుపెట్టారన్నారు. గ్రామ ప్రజలు ఇది విని విని ఓపిక నశించి సర్పంచ్ కిరణ్ వద్దకు వచ్చి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డావా అని అడిగారన్నారు. ఏది దుర్వినియోగం చేయలేదు అని గ్రామ ప్రజలకు వారు తెలిపమన్నారు. పై విషయంపై తప్పు ఎవరు చేశారనిపై అధికారుల వద్దకు వెళ్లి నిజనిర్ధారణ చేసుకుందామని గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా మాజీ సర్పంచ్ కిరణ్ ను తీసుకొని శుక్రవారం మండల కార్యాలయం కి వెళ్లారు.మండల కార్యాలయంలో పై అధికారుల సమక్షంలో జరిగిన విచారణలో గ్రామ కార్యదర్శి కొత్తగా వచ్చిన స్పెషల్ ఆఫీసర్ ఫీల్డ్ అసిస్టెంట్



నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని నిజ నిర్ధారణ జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు అసత్య ప్రచారాలు చేసే వారిపై మండిపడ్డారు.మరోసారి మాజీ సర్పంచ్ కిరణ్‌పై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని గ్రామ ప్రజలు హెచ్చరించారు.




## ఝరాసంగం ఎస్ఐగా టి.నరేష్ బాధ్యతల స్వీకరణ

**ఝరాసంగం, జులై12( జనం సాక్షి) :**
ఝరాసంగం నూతన ఎస్సైగా శుక్రవారం టి.నరేష్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు చేపడతామని, రాత్రి వేళలో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించి, కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫిర్యాదుల కోసం ప్రజలు ఎప్పుడైనా ధైర్యంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చెయ్యాలని ఆయన సూచించారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గ్రామాల వ్యాపారుల సంఘాలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలు, సలహాల మేరకు దొంగతనల నివారణపై చర్యలు తీసుకుంటామన్నారు. పరిధిని మించి ప్యాసింజర్లను ఎక్కించడం కానీ లైసెన్సులు లేకుండా ఆటో డ్రైవర్లు ఆటోలు నడిపిన చర్యలు తప్పవన్నారు. పాఠశాలలకు వెళ్ళటానికి అని మరి ఏ ఇతర కారణాల వల్ల గానీ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని ఆయన సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.



## మొక్కలు నాటిన కళాశాల విద్యార్థులు

**కొండపాక, జూలై,12(జనం సాక్షి):**
కొండపాక మండలంలోని గుడాల సుశీల ఆగయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భాగంగా శుక్రవారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఈ మొక్కలు వృక్షాలై మానవ మనుగడకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఇందిర దేవి, అధ్యాపకులు శ్రీదేవి, శశిధర్ రెడ్డి, రాములు, శ్రీలీల అనిత, శివ ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## వనమహోత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ

**మక్తల్ జూలై 12 (జనంసాక్షి)**
మక్తల్కు మున్సిపాలిటీ లో వనమహోత్సవంలో భాగంగా నాలుగు, ఐదు, ఏడు, ఎనిమిది, పదవ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు జీవనధారమని, మొక్కలను పెంచాలని మొక్కలను పెంచితే వర్షం సమృద్ధిగా కురుస్తుందని ప్రతి ఇంటికి కనీసం నాలుగు మొక్కల చొప్పున పెంచాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం వార్డు ఆఫీసర్, ఆయా వార్డు కౌన్సిలర్లు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు

**చిన్న శంకరంపేట జులై 12 (జనం సాక్షి)**
ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన బదిలీ తప్పనిసరి అని సూరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సూరారం ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విధులు నిర్వహిస్తున్న శివ ప్రసాద్ రవి మహేష్ శ్రీనివాస్ బాలమణి



బదిలీపై వెళుతున్నందున ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి చారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

**సిఐ రేణుక**



**అల్లాదుర్గం జూలై 12 (జనంసాక్షి)**
మొహారం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక సీఐ రేణుక అన్నారు. శుక్రవారం అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొహారం వేడుకలను నిర్వహించే ఆయా గ్రామాల నిర్వాహకులు పీర్ల మసీదుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగేశ్వరమ్మ

**మానవపాడు, జూలై 12 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు కాంతారెడ్డి బదిలయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుని శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగేశ్వరమ్మ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో, ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ.. మన పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. తల్లిదండ్రులు ఎవరైనా సరే కష్టపడి తమ పిల్లలను చదివించుకుంటే



రాబోయే రోజుల్లో ఉద్యోగాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని, తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని ఇష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి నిజం చేయాలని ఆమె అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ పుట్టిన ఊరుకు తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## నాగలిగిద్ద ఎస్సైగా బి. సాయిలు

**నాగల్గిద్ద జులై 12 (జనం సాక్షి)**
నాగలిగిద్ద మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బి సాయిలు శుక్రవారం



బాధ్యతలను స్వీకరించారు. నాగల్గిద్దలో పనిచేసిన సిద్ధిరాములు సంగారెడ్డి విఆర్ కు బదిలీ అయ్యారు. సంగారెడ్డిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.సాయిలు నాగలిగిద్దకు బదిలీపై వచ్చారు.



## బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి వీడ్కోలు

**కంగ్టి జులై 12 (జనం సాక్షి )**
కంగ్టి మండలంలో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఎన్.విశ్వజన్ బదిలీపై సంగారెడ్డిలోని టు టౌన్ ఎస్ఐగా వెళ్ళారు. ఆయన స్థానంలో కంగ్టి ఎస్ఐ గా ఎస్.విజయ్ కుమార్ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భేమ్రా మాజీ సర్పంచ్ బస్వారాజ్ పాటిల్, నరేష్ రావు ఎన్.ప్రకాశ్ పండ్రే.విలాస్ రావ్, బదిలీ అయిన ఎస్ఐ ఎన్.విస్వజన్‌కి శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు.అదేవిధంగా కొత్తగా కంగ్టి ఎస్ఐగా భాధ్యతలు స్వీకరించిన ఎస్.విజయ్ కుమార్ కి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 12 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణంలోని సాహితీ ఆసుపత్రి రాము మీనా ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని సాహితీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము –మీనా నిర్వహణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులు వారి బంధువులు 500 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో లక్ష్యాన్ని పూర్తిచేసేలా మొక్కలు నాటండి

మొదటి పేజీ తరువాయి..

వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే లక్ష్యం వేగవంతం చేయాలని ఆమె సూచించారు. వన మహోత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని మున్సిపల్ అధికారులకు, ఎంపీడీవోలకు, జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటకు పక్కా యాక్షన్ ప్లాన్ రూపొందించి మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలని ఆమె ఆదేశించారు. హెూం స్టెడ్ కింద ఇంటింటికీ మొక్కలు పంపిణీని పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, మెదడు వాపు లాంటి వ్యాధులు ప్రబలకుండా దోమలు నివారణకు అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ పంచాయతీ కార్యదర్శుల ప్రాథమిక విధి అని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాకు మండలం వారీగా కేటాయి ంచిన టార్గెట్‌ల ప్రకారం లబ్ధిదారులను గుర్తించాలని, మైక్రో క్రెడిట్ ప్లాన్ బ్యాంక్‌లకు సమర్పించాలని, బ్యాంక్ రుణం మంజూరు. గ్రౌండింగ్‌పై సమీక్షించారు. మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాల మహిళలకు 14 రకాల కార్యక్రమాలు బ్యాంక్ లింకేజి, స్త్రీ నిధి ద్వారా రుణ సహాయం చేయను న్నట్లు తెలిపారు. టార్గెట్ ప్రకారం వెంటనే లబ్ధిదారులను గుర్తించి గ్రౌండింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్పిసిఈఓ రాఘవేంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సత్య నారాయణ, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- కొడంగల్-హైదరాబాద్ పాదయాత్రలో అందరూ పాల్గొనండి
- టిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఈనెల 30, 31న టిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ తెలిపారు. సెప్టెంబర్ 1 నుండి 10 వరకు కొడంగల్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం నుండి హైదరాబాద్ వరకు టిఎంఆర్పిఎస్ పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో జరిగిన టి ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చలో ఢిల్లీ, కొడంగల్ నుండి హైదరాబాద్ జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ, అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి మాదిగ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 12 లక్షలు ఇవ్వాలని, 2009 విద్యాహక్కు చట్టం అమలు పరచాలనీ, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని , మాదిగ సంఘాల ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలని, సదా లక్ష్మమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని, డప్పుకొట్టే, చెప్పుకుట్టే మాదిగలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం బలోపితానికి జిల్లా, నియోజకవర్గ, మండల, కమిటీలు వేసి పైన పేర్కొన్న డిమాండ్లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన టీ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజు మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోయపల్లి నరసింహులు మాదిగ, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి.బాల్ రాజ్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి మెట్టుపల్లి రాములు, రాష్ట్ర గౌరవ సలహాదారులు నర్వ కృష్ణయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి నాగన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు పారుపల్లి వెంకటయ్య మాదిగ, మహిళా నాయకురాలు మెట్టు అంజమ్మ విద్యావతి, టీవీ హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కామారం నరసింహులు మాదిగ, జిల్లా అధ్యక్షులు పెద్దింటి రాజు మాదిగ, మాచవరం మాసయ్య మాదిగ, అనుపాటి మహేశ్వర్ మాదిగ, ఉండిత్యాల వెంకటయ్య మాదిగ, తిరుపతయ్య, ప్రవీణ్, శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

వసతి గృహంలో మూత్రశాలలు, స్నానపు గదులు విద్యార్థులు పడుకునే గదులలో ఫ్యాన్స్ సౌకర్యం లేక దోమలతో విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మహిళా విద్యార్థిని ఆశ్రమ హాస్టల్లో మహిళలకే విద్యాబోధన చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠ్యాంశాలు బోధించడానికి ఉపాధ్యాయులు లేరు అని తెలిపారు. ఎ టి డబ్ల్యూ ఐటి డిఏపిఓ వారు వసతి గృహాలకు పర్యవేక్షణ లేక కనీసము త్రాగడానికి నీళ్ళు లేవని అన్నారు. బ్రహ్మాండంగా ప్రభుత్వం మెనూ ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని తెలంగాణ గిరిజన సంఘం వివిధ సర్వేలో తేలిందని వెంటనే గిరిజన సంక్షేమ కమిషనర్ క్రింది స్థాయి వసతి గృహాలను పర్యవేక్షించాలని ఈ సందర్భంగా గిరిజన సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి..

వేరే జిల్లాకు చెందిన దళిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయంతో దళిత బందు క్రింద వచ్చిన జేసీబీని పాంపల్లి గ్రామానికి చెందిన వంజరి బాలకిష్ణ, సదాశివ పల్లి గ్రామానికి చెందిన కొప్పుల నారాయణ మొదలగు వ్యక్తులు దళిత బందు లబ్ధిదారుల వద్ద ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసి ఈ విధంగా దందా చేస్తున్నారని అన్నారు. ఇట్టి విషయం గ్రామస్తుల సమాచారంతో తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది, ఇరిగేషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సంబంధిత అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమి వద్దకు వచ్చి కేస్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూకబ్జా అడ్డుకున్న వారిలో వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్, గాండ్ల మల్లేష్, మాణిక్య అశోక్, కర్ణం బాగులు, కాజీపేట రాకేష్, జంగింటి వెంకటేష్, కర్ణం రాములు, సర్దన శ్రీధర్, సర్దన నవీన్, కొత్త షేకులు, పోచయ్య, శంకర్, రాములు, కాయిత కృష్ణ, భాగవతం కృష్ణ, దుర్గయ్య, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**మక్తల్ జూలై 12 (జనంసాక్షి)**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మక్తల్ పట్టణ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున వాహన తనిఖీలు చేస్తుండగా టియస్ 06 యుసీ 0515 అనే నంబర్ గల వాహనాన్ని ఆపి తనికి చేయగా అందులో 15 క్వింటాళ్లు ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ 30,000 రూపాయలు ఉంటుందని తెలిపారు. మక్తల్‌కు చెందిన ఎరుకలి రమేష్ అనే వ్యక్తి గత కొంత కాలంగా ఉట్కూర్, మక్తల్ మరియు మరికల్ చుట్టు పక్కల ప్రాంతాలలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి కర్ణాటక రాష్ట్రంలో అధిక ధరలకు అమ్ముకొని లబ్ధి పొందుతున్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొనడం గాని అమ్మడం గాని నేరం కావున వాహనాన్ని బియ్యాన్ని సీజ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

**మల్దకల్ జూలై 12(జనంసాక్షి)**



మండల పరిధిలోని అమరవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఇంచార్జి సరితమ్మ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని,పని చేసిన చోట మంచి పేరు సంపాదించుకోవాలన్నారు .విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేసిన ఉపాధ్యాయులు పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిటిసి అలివేలమ్మ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరేష్, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ ఏకే సాగర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మమ్మ, ధోని ఆంజనేయులు, కుర్వ శ్రీనివాసులు, తిమ్మయ్య, లక్షణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమ్మ రావే దుర్గమ్మ రావే పాట షూటింగ్ ప్రారంభించిన మీసాల రామన్న మాదిగ

**వీపనగండ్ల జులై 13 (జనం సాక్షి)**

బోనాల పండుగ సందర్భంగా అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ఆధ్వర్యంలో ఈదమ్మ తల్లి గుడి దగ్గర అమ్మ రావే దుర్గమ్మ రావే పాట షూటింగ్‌ను ప్రారంభించారు. అక్షయ్ రికార్డింగ్ స్టూడియో యజమాని మరియు గాయకుడు మీసాల రామన్న తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ..ఆషాడం బోనాల సందర్భంగా ప్రజలందరి కోసం బోనాల పాటను రూపొందిస్తున్నామని, పాటకు సహకరించిన ప్రతి ఒక్కరికి, షూటింగ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మీసాల రామన్న ధన్యవాదములు తెలిపారు. త్వరలో బోనాల పండుగకు వీడియో పాటను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రచన ఉందేకోటి కృష్ణయ్య, ప్రొడ్యూసర్ నందిని, హెూటల్ ప్రోపరేటర్ బొగ్యం రామచంద్ర నాయుడు, గానం అక్కల సింగర్ సంధ్యారాణి, నటీనటులు శ్రావణి, మంజుల, స్వాతి, గంగోత్రి, మొలకలపల్లి రామకృష్ణ, డప్పు రవీందర్, డప్పు పరమేష్, బైండ్ల స్వామి, బైండ్ల రాముడు, జ్యోతి బృందం, మహిళలు, కొత్తకోట విమల్ కుమార్, గాయకుడు బృందం, ఫోటో వీడియో గ్రాఫర్, శ్రీను పిట్ల, యాదగిరి, సంగీతం, రఘు, దర్శకత్వం మీసాల రామన్న,వివిధ కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్ద బాలయ్యను పరామర్శించిన రావుల

**వనపర్తి ,జూలై12 (జనంసాక్షి):**

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన గొల్ల పెద్ద బాలయ్య అనారోగ్యంతో హైదారాబాద్ బసవ తారకం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వ్యవహారాల పర్యవేక్షకులు,మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి శుక్రవారం పరామర్శించి వైద్యులకు సూచనలు చేశారు. బాలయ్యకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ధైర్యంగా ఉండాలి అని అన్నివిధాలుగా తాను అండగా వుంటానని అన్నారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట నందిమల్ల అశోక్, మాధవ్ రెడ్డి, నరేష్, శంకర్ నాయక్ ఉన్నారు.

